చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

పెంబి, సెప్టెంబర్ 4 : మండలంలోని గుమ్మెన ఎంగ్లాపూర్ గ్రామానికి చెందిన గండారి చిన్నారెడ్డి(11) విద్యార్థి జిల్లా ఏరియా దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 30వ తేదీన పంట చేనులో తల్లిదండ్రులు పరుగుల మందులు పిచికారీ చేశారు. మిగిలిన క్రిమిసంహారక మందును అక్కడే ఉంచగా దానిని చిన్నారెడ్డి సేవించాడు. గమనించిన తల్లిదండ్రులు ముందుగా ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం జిల్లా ఏరియా దవాఖానకు తరలించారు. ఆరు రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులను విచారణ జరుపగా పాఠశాలకు వెళ్లమని తండ్రి మందలించినందుకు పురుగుల మందు తాగినట్లు తెలిపారు. తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాలువలో పడి ఎద్దు

నార్నూర్, సెప్టెంబర్ 4 : భీంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీగూడకు చెందిన చల్లూరి మెంగయ్య ఎద్దు కాలువలో పడి బుధవారం మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..రోజు మాదిరిగానే వ్యవసాయ పొలంలో ఎద్దులను మేత కోసం తీసుకెళ్లాను. ఆకస్మాత్తుగా కాలువలో ఎద్దు జారి పడిపోయి మృతి చెందింది. దీని విలువ రూ.50వేల ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి గల్లంతు

భైంసాటౌన్, సెప్టెంబర్ 4 :కుభీర్ మండలంలోని రంగశివుని గ్రామానికి చెందిన జాదవ్ అరవింద్(25) చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌యాదవ్ వివరాల ప్రకారం.. భైంసా మండలం బిజ్జూరు గ్రామం వద్ద నిర్మించిన చెక్‌డ్యాంలో అరవింద్ తన స్నేహితులతో కలిసి చేపల వేటకు వెళ్లాడు. చేపలు పట్టడానికి నీటిలోకి దిగగా గల్లంతయ్యాడు. ఈతగాళ్లతో గాలించిన ఆచూకీ లభించలేదు. గల్లంతయిన యువకుడికి భార్య, కొడుకు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

బోథ్, సెప్టెంబర్ 4: మండలంలోని పొచ్చెర గ్రామాన్ని బుధవారం జడ్పీ సీఈవో కలిందిని సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున పారిశుధ్య పనులను పరిశీలించి సూచనలు చేశారు. వరద రోడ్డపైకి వస్తున్నందుకు పరిష్కారం దిశగా లైన్ ఎస్టిమేషన్ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీవో జీవన్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఇచ్చోడ, సెప్టెంబర్ 4: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఉట్నూర్ డివిజన్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆయా గ్రామాల శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజేలకు అనుమతి లేదన్నారు. సమావేశంలో ఇచ్చోడ సీఐ భీమేశ్, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మాట్లాడుతున్న ఉట్నూర్ డివిజన్ డీఎస్పీ నాగేందర్

సిరికొండలో..

సిరికొండలోని పోలీస్ స్టేషన్‌లో మండలానికి చెందిన శాంతి కమిటీ సభ్యులతో ఎస్ఐ నవీన్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించాలన్నారు. ప్రతి మండపానికి సంబంధించిన వివరాలు పోలీస్ స్టేషన్‌లో అందించాలన్నారు. సమావేశంలో ఏఎస్ఐ కాత్లే రమేశ్ పాల్గొన్నారు.

బాసర, సెప్టెంబర్ 4 : బాసరలో బుధవారం శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేశ్ మాట్లాడుతూ వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మహారాష్ట్ర డీజేలకు సౌండ్ ఎక్కువగా ఉంటుందని, నిమజ్జనం రోజు వాటిని పెడితే కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎంపీడీవో అశోక్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, ఆయా కుల సంఘాల, మత పెద్దలు పాల్గొన్నారు.

కడెం, సెప్టెంబర్ 4 : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఖానాపూర్ సీఐ సైదారావు నిర్వాహకులకు సూచించారు.కడెంలోని రైతువేదికలో ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాతరెడ్డి, ఏఈ సుమన్‌కుమార్, ఎంపీవో కవిరాజ్, ఆర్ఐ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ముథోల్, సెప్టెంబర్ 4: మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేశ్ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకుల ముందస్తుగా పోలీస్ స్టేషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసి నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. హిందూ ఉత్సవ సమితి సభ్యులు పోలీసుల సమన్వయంతో పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

వరదతో పంటలకు నష్టం

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 4: మండలంలోని వాల్గొండా, హీరాపూర్, దస్నాపూర్, గిన్నేరా, వడగాం, కేస్లాపూర్, పిట్టబొంగురం, గౌరాపూర్, పిప్రి, హర్కాపూర్, బిక్కతండా గ్రామ పంచాయతీల పరిధిలో వాగులకు అనుకొని ఉన్న పంటలు వరద తాకిడికి నెలకొరిగి తీవ్రనష్టం జరిగిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

భీంపూర్, సెప్టెంబర్ 4 : పెన్‌గంగ పరివాహక గుబిడి, కరంజి(టీ), గోముత్రి, అంతర్గాం, అర్లి(టీ), వడూర్, గొల్లగడ్, తాంసి(కే) గ్రామాల శివారుల్లో భారీ వర్షాలు, వరదలకు పంట చేన్లు మునిగాయి . పత్తి , కంది, తృణధాన్యాలు సహా ఇతర పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లింది. గ్రామాల్లో పంట నష్టం గురించి మాజీ సర్పంచ్‌లు , కార్యదర్శులు ఇప్పటికే వివరాలను వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం వ్యవసాయాధికారులు రుణమాఫీ తదితర విషయాలలో నిమగ్నమై ఉన్నందున పంట నష్ట సర్వే ఇప్పుడు జరిగేనా అని రైతులు ఆందోళనలో ఉన్నారు.

ఇంద్రవెల్లి: వరదతో నేలకొరిగిన పత్తి పంట

కూలిన ఇల్లు

గుడిహత్నూర్, సెప్టెంబర్ 4 : గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మంగళవారం రాత్రి జాడి సాయికుమార్ చెందిన ఇంటి పై కప్పు,గోడలు కూలి పోయాయి. ఆ సమయంలో ఎవరు లేకపోవడంతోప్రాణనష్టం జరగలేదు. ఆస్తి నష్టం జరిగింది. ప్రభుత్వం తక్షణ సహాయం కింద నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

వడ్తాల్‌కు రాకపోకలు బంద్

ముథోల్, సెప్టెంబర్ 4: ఎడతెరపి లేని భారీ వర్షాలతో ముథోల్‌లోని ఖజానా చెరువుకు అలుగు రావడంతో ప్రధాన కూడలి అయిన మహాలక్ష్మీ ఆలయం ముందు నుంచి వరద పారడంతో గ్రామస్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. వడ్తాల్ వంతెనపై నుంచి వరద ఉధృతంగా ప్రవహించడంతో బుధవారం తెల్లవారుజామున నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే బోరిగాంలో లోలెవల్ వంతెన బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించడంతో రాకపోకలకు కొంత సేపు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్, ముథోల్ ఎస్ఐ సాయికిరణ్ తన సిబ్బందితో వెళ్లి వరద ఉధృతిని పరిశీలించారు. పలు వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు ఉధృతి కొనసాగుతుండడంతో వడ్తాల్ వంతెనపై నుంచి రాకపోకలు చేయకూడదని ముథోల్ ఎస్ఐ సూచించారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

ఎదులాపురం, సెప్టెంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగర కార్యదర్శి కార్తీక్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన వసతులు కల్పిస్తూ విద్యరంగాన్ని బలోపేతం చేయాలన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారాన్ని అరికట్టాలన్నారు. సమావేశంలో నగర సంయుక్త కార్యదర్శి అరుణ్, సాయి, నిఖిల్ పాల్గొన్నారు.

సక్రమంగా పారిశుధ్య పనులు చేపట్టాలి

తాంసి, సెప్టెంబర్ 4 : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని ఆదిలాబాద్ జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సావర్గామ గ్రామంలో ఆయన పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఎంపీవో లింగయ్య, పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య శాఖ సిబ్బంది, కార్మికులు ఉన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

భీంపూర్, సెప్టెంబర్ 4 : గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి సూచించారు. భీంపూర్ మండలం నిపాని గ్రామంలో జడ్పీ సీఈవో పర్యటించారు. పంచాయతీ పరిధిలో పరిశుభ్రత తీరు పరిశీలించారు. వాడల్లో తిరిగి మురుగు కాలువల పరిస్థితి చూశారు. పంచాయతీ రికార్డులు, పాఠశాలల్లో సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో గోపాలకృష్ణ రెడ్డి, ఎంపీవో అతుల్‌మార్, ఈజీఎస్ ఏపీవో సంగీత, ఈసీ నరేందర్, కార్యదర్శి సునీత ఉన్నారు.

తక్కువ ధరకు కరెంట్ మీటర్లు

బోథ్, సెప్టెంబర్ 4: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటికి కరెంట్ మీటర్ లేని బీపీఎల్ కుటుంబాలకు ఈ నెల 15వ తేదీన విద్యుత్ శాఖ వారు తక్కువ ధరలో మీటర్ ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ జేఈఈ వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీటర్ లేని బీపీఎల్ కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.938, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు, ఫొటో, రేషన్ కార్డు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ

బేల, సెప్టెంబర్ 4 : బేలలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఏపీడీ కుటుంబారావ్ బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై 13వ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఆర్పీలు తమ నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏపీడీ కుటుంబరావ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మండలంలో రూ.3 కోట్ల 63 లక్షలతో పనులు చేశామన్నారు. ఇందులో పలు గ్రామ పంచాయతీల్లో చిన్నచిన్న అవకతవకలు రుజువు కావడంతో సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీడీ కృష్ణారావ్, ఎంపీడీవో మహేందర్‌కుమార్, ఏపీవో వెంకటరమణ, డీఆర్పీలు, ఎస్ఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దుండగుడిని శిక్షించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 4 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని ఆదివాసీ మహిళపై లైంగికదాడికి యత్నం, హత్యాయత్నం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళలపై ఇలాంటి దారుణానికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళపై దాడి చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని, అట్రాసిటీ కేసు నమోదు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని కోరారు.

ఉరి తీయాలి..

జైనూర్‌కు చెందిన ఆదివాసీ మహిళపై లైంగికదాడికి యత్నం, హత్యాయత్నం చేసిన దుండగుడిని ఉరి తీయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్ సింగ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లోని కుమ్రం భీం భవన్ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దుండగుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఉమ్రే నితిన్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు రవి, నాయకుడు మారుతి పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 4: జైనూరు మండలం ఉషేగాం దేవుగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన మహిళపై లైంగికదాడికి యత్నం, హత్యాయత్నం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం జంగుదేవ్ అన్నారు. బుధవారం లక్కారం గ్రామ పంచాయతీలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ మహిళపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండలాధ్యక్షుడు పెందూర్ త్రిమూర్తి, ఉపాధ్యక్షుడు తుకారాం, బాపురావ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బోథ్, సెప్టెంబర్ 4 : నార్నూర్ మండలం కంపూర్ గ్రామానికి చెందిన కాత్లే ప్రభాకర్ మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) పంద్రం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ఉట్నూర్ డివిజన్ తుడుందెబ్బ అధ్యక్షుడు కనక ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ ధర్మారావు పటేల్ సలాం, కేశవ రావ్, జుర్నాక్ మాణిక్‌రావ్, పంచాయతీ కార్యదర్శి కొడప కాశీరాం, విజయ్‌కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థికి..

బోథ్, సెప్టెంబర్ 4: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలం పుల్లారా గ్రామానికి చెందిన మర్సుకోల కృష్ణ కర్ణాటకలోని రాయచూర్ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థికి బుధవారం బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) పంద్రం శంకర్, పట్నాపూర్ ఉపాధ్యాయులు తొడసం భూమన్న కలిసి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తొడసం విజయ్ కుమార్, జైవంత్‌రావ్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 4: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సునీల్ హెచ్చరించారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ద్విచక్ర వాహన దారులకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను తొలగించొద్దని వినతి

బోథ్/ఎదులాపురం, సెప్టెంబర్ 4 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులను ఎటువంటి సూచన లేకుండా తొలగించడం ద్వారా జీవనోపాధిని కోల్పోతారని, దీనిని విరమించుకోవాలని బుధవారం గురుకుల ఉపాధ్యాయులు ఆదిలాబాద్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆదిలాబాద్ డీసీవో లలితా కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని, తర్వాత అమలు చేసే ప్రక్రియలో తమకు ప్రథమ స్థానం కల్పించాలని కోరారు. ఇక్కడ బోథ్, ఇచ్చోడ, ఆదిలాబాద్ గురుకుల ఉపాధ్యాయులు ఉన్నారు.

సానాల వీడీసీ కిరాయి వసూళ్లు

బోథ్, సెప్టెంబర్ 4: సానాల వీడీసీ చైర్మన్ ఆధ్వర్యంలో బుధవారం మొండి బకాయిలు వసూలు చేశారు. ఒకే రోజు రూ.లక్షాకుపైగా వసూలు చేసినట్లు వీడీసీ చైర్మన్ తుల శ్రీనివాస్ తెలిపారు. అందుబాటులో లేని వారికి వెంటనే పూర్తి కిరాయి అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీసీడీ సభ్యులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ యంత్రాలు పంపిణీ

భైంసా: పరికరాలు అందజేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, సెప్టెంబర్ 4: భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఖాది ఇండియా పథకం కింద 33 మంది లబ్ధిదారులు కుమ్మరి కులస్తులకు ఎలక్ట్రికల్ పాటర్ వీల్ మట్టి పరికరాలు తయారు చేసే యంత్రాలను బుధవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగన్న, అబ్దుల్ రజాక్, సోలంకి భీంరావ్, రమేశ్, సుష్మారెడ్డి, చంద్రకాంత్, కుమ్మరి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు చాత గ్రామస్తుల వినతి

కుభీర్, సెప్టెంబర్ 4 : చాత గ్రామంలోని శివాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని బుధవారం ఆ గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో భైంసాలో ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను నివాసంలో కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించారు. ఆలయానికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇక్కడ గదినం పెద్దన్న, బీఆర్ఎస్ మండల నాయకుడు విఠల్, దేవీదాస్, అర్జున్, సాయినాథ్, శంకర్ ఉన్నారు.

ఉమ్మడి జిల్లా మార్కెట్ కమిటీ ఎన్నిక

ఇచ్చోడ, సెప్టెంబర్ 4 : ఇచ్చోడలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ దడువాయి (వేమన్) యూనియన్ ఉమ్మడి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు నాయిని సుదర్శన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ రెడ్డి, కోశాధికారిగా అనిల్, ఉపాధ్యక్షులుగా సతీశ్, రవి, సత్యనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ (ప్రచార)గా ప్రశాంత్, గౌరవ సలహాదారులుగా భూమన్న, లస్మన్న, కార్యవర్గ సభ్యులుగా ఇజాజ్ అహ్మద్, వెంకటేశ్, తులసీరాం, కార్తీక్, జాదవ్ భీంరావ్, ఎం అనిల్, అతిఖాన్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులను సన్మానించారు.

మేకల కాపరిని కాపాడిన ఎస్ఐ

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 4 : తాండ్ర గ్రామానికి చెందిన దత్తు మంగళవారం మేకలు కాయడానికి అటవీ ప్రాంతానికి వెళ్లాడు. వర్షాలకు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సాయంత్రం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పటేల్ కేంద్రే రమేశ్ బుధవారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో వెతికారు. ఎర్రచిలుక ప్రాంతంలో దత్తు కనిపించగా వెంటనే ఆయనను, మేకలను సురక్షితంగా గ్రామానికి తీసుకువచ్చారు. గ్రామస్తులు, వారి కుటుంబ సభ్యులు ఎస్ఐ, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

రక్షిత మృతిపై పూర్తిస్థాయి విచారణ జరపాలి

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 4 : నిజామాబాద్ జిల్లా రుద్రారం పాలిటెక్నిక్ కళాశాలలో హస్నాపూర్ గ్రామానికి చెందిన రక్షిత అనుమానాస్పదంగా మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బుధవారం పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్, యూఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం నగేశ్ పరామర్శించారు. విద్యార్థిని మృతిపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, మృతికి గల కారణమైన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంఘటన వివరాలు తెలుసుకునేందుకు వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులకు అందుబాటులో యూరియా

ఖానాపూర్, సెప్టెంబర్ 4: ఖానాపూర్ పీఏసీఎస్ అధ్వర్యంలో మండల రైతులకు యూరియా బ్యాగులు అందుబాటులో ఉన్నాయని సీఈవో భూమి ఆశన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా 45 కిలోల బ్యాగు సబ్సిడీపై ప్రభుత్వ ధర రూ. 270, 20-20-13 రూ. 1150, గోదావరి డీఏపీ రూ.1350కి విక్రయిస్తున్నమని పేర్కొన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు తమ పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు.

సదరం సర్టిఫికెట్ల పంపిణీ

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 4 : నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 50 మంది దివ్యాంగులు వైద్య పరీక్షలు చేసుకోగా మంజూరైన సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పీడీ సుభాష్, సాయికుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వేతనం అందించడం హర్షణీయం

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 4: రాష్ట్రంలో అకాల వర్షాలు కురవడం వల్ల ఎంతో మంది ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని బాధితులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల చైర్మన్ టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్ నాయకత్వంలో ఉద్యోగులందరూ ఒక రోజు వేతనాన్ని రూ.130 కోట్ల విరాళంగా అందించడం హర్షణీయమని టీఎన్‌జీవో అధ్యక్షుడు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవంతం చేయాలి

సోన్, సెప్టెంబర్ 4: గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు ఒకరినొకరూ సహకరించుకుంటూ శాంతియుతంగా జరుపుకొని విజయవంతం చేయాలని సీఐ నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం సోన్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గణేశ్ మండపాల నిర్వాహకులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఐ గోపి, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, వివిధ గ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అనాథ పిల్లల వివరాలు సేకరణ

ఇచ్చోడ, సెప్టెంబర్ 4: సిరికొండకు చెందిన దాసరి శ్రీను-రజిత మృతి చ